క్లుప్తంగా

పథకాలు సద్వినియోగం చేసుకోండి


ముప్పళ్లపాడులో మాట్లాడుతున్న ఎంపీడీఓ లలిత

హనుమంతునిపాడు: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ కె.లలిత అన్నారు. గురువారం దాసళ్లపల్లి, ముప్పళ్లపాడు గ్రామాల్లో వికసిత భారత్ సంకల్ప యాత్రను నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 17 రకాల సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఏఓ క్రిష్ణారావు, ఏఈ శ్రీకాంత్, ఏఓ గోపి క్రిష్ణ, కార్యదర్శి సంధ్యారాణి, డాక్టర్ససందీప్ పాల్గొన్నారు.

31 మందికి భూహక్కు పత్రాల పంపిణీ


భూహక్కు పత్రాలు పంపిణీ చేస్తున్న గజ్జల వెంకటరెడ్డి, నాగూర్‌యాదవ్

వెలిగండ్ల: రాష్ట్రంలో భూమిలేని పేదవారు ఉండకూడదని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి అన్నారు. మండలంలో గణేశునిపల్లిలో 31 మంది నిరుపేదలకు 31 ఎకరాల భూమిని అసైన్‌మెంట్ కమిటీ ద్వారా మంజూరైన భూమికి సంబంధించిన భూహక్కు పత్రాలను గురువారం పంపిణీ చేశారు. వై. నాగూర్‌యాదవ్, కాకర్ల వెంకటేశ్వర్లు, టి. దేవసహాయం, యెలికె నారాయణ, గోనా జేమ్సు పాల్గొన్నారు.

నీలకంఠేశ్వరునికి అన్నాభిషేకం


అన్నాభిషేకంలో నీలకంఠేశ్వరుడు

ఉలవపాడు: మండల కేంద్రమైన ఉలవపాడులో వెలసిన నీలకంఠేశ్వరస్వామికి గురువారం అన్నాభిషేకం నిర్వహించారు. కార్తీకమాసంలో ఆరుద్ర నక్షత్రం రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు జరిపారు. తీర్థప్రసాదాలు అందించారు.

పడిపూజకు జెడ్పీ చైర్‌పర్సన్ హాజరు


బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డిని సత్కరిస్తున్న కార్యక్రమ నిర్వాహకులు

పొదిలి: స్థానిక అయ్యప్ప పీఠం ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి ఆలయం వద్ద బుధవారం రాత్రి నిర్వహించిన పడిపూజ, హోమంలో ఆలయ నిర్మాణ దాత మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి సతీమణి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి పాల్గొన్నారు. వారికి కార్యక్రమ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఆలయ పూజారి మురళి ప్రత్యేక పూజలు చేయించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గురుస్వాములు యక్కలి శేషగిరిరావు, అప్పల శంకర్, జి.చెన్నారెడ్డి, గంజి సుబ్బారావు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందజేత

మార్కాపురం: మార్కాపురం పరిసర గ్రామాల్లో పీఎం ఉజ్వల యోజన కింద అర్హులైన వారికి ఉచిత గ్యాస్ కనెక్షన్లను అందించినట్లు వైఎస్సార్ సీపీ నేత, పీఎల్‌పీ గ్యాస్ ఏజెన్సీ అధినేత పీఎల్‌పీ యాదవ్ తెలిపారు. ఇప్పటి వరకు 70 మందికి ఉచిత గ్యాస్ కనెక్షన్లు, సిలిండర్స్, స్టవ్, రెగ్యులేటర్లు అందించినట్లు వివరించారు. గతంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద గ్యాస్ కనెక్షన్ పొందిన వారు తమ కార్యాలయానికి డిసెంబరు 15వ తేదీలోగా వచ్చి వేలిముద్ర వేస్తేనే సిలిండర్లు సరఫరా చేస్తామని స్పష్టం చేశారు.

విద్యార్థులకు అభినందన

తర్లుపాడు: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మండల స్థాయిలో నిర్వహించిన క్విజ్‌పోటీల్లో ప్రథమస్థానం పొందిన చెన్నారెడ్డిపల్లి జడ్పీ విద్యార్థులను హెచ్‌ఎం శ్రీనివాసరావు గురువారం అభినందించారు. గెలుపొందినవారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు పి.కోటిమోహన్‌ను హెచ్‌ఎం అభినందించారు. ఉపాధ్యాయులు రవిశేఖర్, నరసింహారావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పేదలందరికీ సంక్షేమ పథకాలు


వలేటివారిపాలెం: ర్యాలీ చేస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు


పెదపట్టపుపాలెంలో జెండా ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

పామూరు: పేదలందరికీ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించడంలో సచివాలయ సిబ్బంది, వలంటీర్ల పాత్ర ప్రశంసనీయమని ఈవోపీఆర్డీ కేవీఎల్ శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. చిలంకూరు సచివాలయ పరిధిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సర్పంచ్‌లు మలినేని శ్రీనివాసులు, గంధం శారమ్మల అధ్యక్షతన నిర్వహించారు. పువ్వాడి రాంబాబు, నాయబ్‌రసూల్, పిడికిటి సుబ్బరత్తమ్మ, గట్లా విజయ భాస్కర్‌రెడ్డి, కోడూరి రామసుబ్బారెడ్డి, బద్దిపూడి మార్కు, మలినేని బాస్కర్, జే.గోవిందయ్య, ఎస్.మాల్యాద్రి పాల్గొన్నారు.

లింగసముద్రం: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు పిచ్చపాటి తిరపతిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ వరికూటి క్రిష్ణారెడ్డి గురువారం ముత్యాలపాడు సచివాలయం పరిధిలో నిర్వహించారు. ఎంపీడీఓ శేషబాబు, సర్పంచ్ పోట్లూరి చెంచులక్ష్మి, కర్నే వెంకమ్మ, గారపాటి మహేంద్ర, యు.నాగేశ్వరరావు, మాచేపల్లి మాల్యాద్రి, మందా కొండయ్య, రఫి, దశరథ్, కమలాకర్‌రెడ్డి, మల్లెబోయిన వెంకటేశ్వర్లు, ప్రభాకర్, మాలకొండయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి గురువారం వాలిచర్ల గ్రామ సచివాలయంలో నిర్వహించారు. సర్పంచ్ కత్తి మరియ బాబు, యక్కంటి శ్రీనివాసులరెడ్డి, గాండ్ల పర్తి వెంకటేశ్వరెడ్డి, షేక్ షరీఫ్, గాండ్ల పర్తి ఆదినారాయణరెడ్డి, అంజలి, నాగూర్, మద్ది తిరుపతయ్య, జి.అంజలి, శ్రావణసంధ్య, వై . వెంకటరెడ్డి, ఎం.తిరుపతరెడ్డి, జి. వెంకటరాజు, సాధు రమణయ్య, కత్తి ఏలియా, నకరికంటి పెద్దన్న, జి.సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

గుడ్లూరు: మండలంలోని పరకొండపాడు గ్రామంలో ఎంపీపీ పులి రమేష్, ఎంపీడీఓ రాజశేఖరరావు, సర్పంచ్ కొండయ్య ఆవిష్కరించారు. ఈఓపీఆర్డీ వెంకటేశ్వరరావు, క్రిష్ణయాదవ్, బిల్లా రమణయ్య, సూర్యనారాయణ, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): మండల ప్రత్యేకాధికారి విద్యాసాగర్, ఎంపీడీవో సిహెచ్.రామచంద్రరావు, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆర్.కే.పల్లి సచివాలయ పరిధిలో ఈవోపీఆర్డీ కె.సుందరరామయ్య, అంబాల చిన వెంకటరెడ్డి, రామక్రిష్ణారెడ్డి, దుద్దుకూరి శ్రీనివాసులు, అంబాల శేఖర్‌రెడ్డి, పీఎస్‌లు గుమ్మా సురేష్, శశికళ, వీఆర్‌వో శ్రీనివాసులు, గాధంశెట్టి లక్ష్మీ నరసయ్య పాల్గొన్నారు.

వలేటివారిపాలెం: జెడ్పీటీసీ ఇంటూరి భారతి పోలినేని చెరువు సచివాలయంలో గురువారం సర్పంచ్ యాళ్ల సుబ్బరాజ్యం అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీడీఓ రఫీక్ అహ్మద్, ఎంపీపీ మౌనిక, ప్రగడ శ్రీనివాసరావు, యాళ్ల శివకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ఉలవపాడు: వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పోతురాజు, జేసీయస్ కన్వీనర్ ధనకోటేశ్వరరావుపెదపట్టపుపాలెంలో నిర్వహించారు. ఎంపీడీఓ చెంచమ్మ, ఖాదర్‌భాషా, సర్పంచ్ ఆవులజయరామ్, అరుణమ్మ, జయరామ్, సోమయ్య, హరిబాబు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: సర్పంచ్ దామిరెడ్డి నాగేంద్ర నిర్వహించారు. ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు, తిప్పలూరి రామసుబ్బారెడ్డి, దామిరెడ్డి సుబ్బారామిరెడ్డి, మూలే శ్రీనివాసులరెడ్డి, కల్లూరి రవీంద్ర, చీమలదిన్న నారాయణ, గవిరిబోయిన సుబ్బారావు, గవిరిబోయిన పిచ్చయ్య, ఇట్టే నరసింహం, దామిరెడ్డి రమణయ్య పాల్గొన్నారు. కొండపి(సింగరాయకొండ): కొండపి మండలం నెన్నూరుపాడు గ్రామ సచివాలయంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ రమణమూర్తి మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ.9.9 కోట్ల లబ్ధి కలిగిందని వివరించారు. గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి, ఈఓఆర్డీ వై.వేణు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సింగరాయకొండ: మండలంలోని సోమరాజుపల్లిలో జెడ్పీ వైస్ చైర్మన్ యన్నాబత్తిన అరుణ మాట్లాడుతూ.. గ్రామస్తులకు సంక్షేమ పథకాల రూపంలో రూ.27.19 కోట్లు, అభివృద్ధి పనుల ద్వారా రూ.13.86 కోట్ల లబ్ధి చేకూరిందని వివరించారు. సంక్షేమ లబ్ధిని పట్టికను, వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీఓ షేక్ జమీఉల్లా, జేసీఎస్ కన్వీనర్ తన్నీరు సుబ్బారావు, యన్నాబత్తిన కార్తీక్, గ్రామ సచివాలయ కన్వీనర్లు శీలం రమణయ్య, మాలకొండయ్య, షేక్ సుల్తాన్, శైలజ పాల్గొన్నారు.

జరుగుమల్లి: మండలంలోని ఎడ్లూరపాడు సచివాలయ పరిధిలో సంక్షేమం, అభివృద్ధికి రూ.17.62 కోట్లు ఖర్చు చేసినట్లు అధికారులు తెలిపారు. మండల వైఎస్సార్ సీపీ కన్వీనరు బత్తిన మదన్ మనోహర్, ఈఓపీఆర్డీ ఎం.రమాదేవి, జేసీఎస్ కన్వీనర్ తాటికొండ రామచంద్రరావు, గృహసారథి కొల్లి రాధ, సచివాలయ కార్యదర్శి మాధురి తదితరులు పాల్గొన్నారు.

పొన్నలూరు: మండలంలోని ముండ్లమూరివారిపాలెం సచివాలయంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గ్రామస్తులకు డీబీటీ, నాన్ డీబీటీ రూపంలో రూ.24 కోట్ల మేర లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, ఈఓఆర్డీ నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, సర్పంచ్ దగ్గుమాటి లక్ష్మీకుమారి, దగ్గుమాటి శ్రీను, ముక్లమూరి వెంకటేశ్వర్లు, యంప్రాల మాధవ, తానికొండ సుందరరావు, సిరిగిరి గోపాల్‌రెడ్డి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

మర్రిపూడి: మండలంలోని చిలంకూరు సచివాలయం పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లు ఖర్చు చేసిందని జెడ్పీటీసీ సభ్యుడు మాకినేని సుధారాణి వెంకట్రావు తెలిపారు. సంక్షేమ లబ్ధి బోర్డును ప్రదర్శించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ సాంబశివరావు, సర్పంచ్ మేకం బ్రహ్మయ్య, పంచాయతీ కార్యదర్శి కృష్ణారావు, వీరెళ్ల చెన్నపనాయుడు, వి.బ్రహ్మయ్య, మాకినేని రమణయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

టంగుటూరు: కారుమంచి సచివాలయ పరిధిలో ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి పనుల రూపంలో రూ.28.79 కోట్ల లబ్ధి చేకూరిందని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వల్లవరపు రాఘవరెడ్డి పేర్కొన్నారు. సంక్షేమ లబ్ధి పట్టికను, పార్టీ జెండాను ఆవిష్కరించారు. రాత్రి సమయంలో ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో పర్యటించి సమస్యలు తెలుసుకున్న రాఘవరెడ్డి అదే గ్రామంలో పల్లెనిద్ర చేశారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ నర్రా జగదీష్‌బాబు, రాష్ట్ర సర్పంచుల సంఘ అధ్యక్షుడు ఆనం సత్యనారాయణరెడ్డి, సచివాలయ కన్వీనర్లు కంజుల వెంకటరామిరెడ్డి, బుల్లా సులోచన, మన్నం శ్రీనివాసులు, జిలానీ, అబ్దుల్లా, దోనెంపూడి జయరాజు, కందుల రాజారావు, కాపా వంశీకృష్ణారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కందుకూరు: జేసీఎస్ కోఆర్డినేటర్ ముప్పవరపు కిశోర్ ఎర్రవడ్డిపాలెం సచివాలయంలో మాట్లాడారు. రావులకొల్లు బ్రహ్మానందం, జాజుల కోటేశ్వరరావు, పక్రుద్దీన్ ఆలీఅహ్మద్‌బాబు, గణేశం గంగిరెడ్డి, చింతలపూడి మోహన్‌రావు, గొట్టిపాటి రోశయ్య, పాశం కొండయ్య, పబ్బిశెట్టి శివ, గేరా మనోహర్, రేణమాల అయ్యన్న, దేవిశెట్టి రాజేష్, షేక్ రహీం, కందుకూరి శ్రీనివాసదీక్షితులు, తల్లపనేని గోపి, జిల్లెలమూడి కోటేశ్వరరావు, అభిషేక్, డి. ఆదిలక్ష్మీ, తలారి ప్రసన్నకుమారి, అడ్మిన్ సెక్రటరీ కోటేశ్వరరావు పాల్గొన్నారు.


ఎడ్లూరపాడులో మాట్లాడుతున్న రామచంద్రరావు


కారుమంచిలో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరిస్తున్న మల్లవరపు రాఘవరెడ్డి


చిలంకూరులో అభివృద్ధి సంక్షేమ పథకాల బోర్డును ప్రదర్శిస్తున్న దృశ్యం


వాలిచర్లలో బోర్డు ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి


కనిగిరి : సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న సర్పంచ్ నాగేంద్ర, నాయకులు


చిలంకూరులో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు


ముత్యాలపాడులో.. ప్రజాప్రతినిధులు


ఆర్‌కేపల్లెలో బోర్డు ఆవిష్కరిస్తున్న నాయకులు


పరకొండపాడులో..


సోమరాజుపల్లిలో మాట్లాడుతున్న ఎంపీడీఓ షేక్ జమీఉల్లా


నెన్నూరుపాడులో బ్రోచర్‌ను మహిళకు అందజేస్తున్న సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి


ముండ్లమూరివారిపాలెంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తున్న నాయకులు


నియామక పత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

పార్టీకి మంచి మెజార్టీ తేవాలి

కనిగిరి రూరల్: పార్టీ శ్రేణులంతా సమష్టి ప్రణాళికతో పనిచేసి ప్రతి బూత్‌లో మంచి మెజార్టీ తేవాలని ఎమ్మెల్యే, ఎన్జీ రంగా వర్సిటీ బోర్డు మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో గురువారం వెలిగండ్ల మండలం పందువ, నాగులవరం పంచాయతీల పార్టీ శ్రేణులతో సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన నవరత్నాల పథకాల లబ్ధి గూర్చి క్షేత్ర స్థాయిలో ప్రతి ఇంట్లో వివరించి వారిని చైతన్య వంతుల్ని చేయాలన్నారు. పార్టీ నాయకులు ముక్కు శ్రీనివాసులరెడ్డి, కీసర వెంకటేశ్వరరెడ్డి, ముక్కు గోపాల్‌రెడ్డి, సానికొమ్ము నారాయణరెడ్డి, రాయళ్ల గురబ్రహ్మం, మన్నె పల్లి ఏసయ్య, శెట్టి నాయుడు, ముక్కు రామిరెడ్డి, సానికొమ్ము శ్రీను, అడివయ్య, మహేష్ పాల్గొన్నారు.

వలంటీర్లు సేవా దృక్పథంతో పనిచేయాలి

కనిగిరి రూరల్: వలంటీర్లు సంక్షేమ పథకాలను ప్రజల దరి చేర్చే వారధులని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో వలంటీర్లకు నియామక పత్రాలను గురువారం పంపిణీ చేశారు. నవరత్నాల పథకాలతో దేశంలో ఆదర్శ ముఖ్యమంత్రిగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నిలిచారన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం , కమిషనర్, డీవీఎస్ నారాయణరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, కౌన్సిలర్లు తమ్మినేని సుజాత, వేల్పుల వెంకటేశ్వర్లు, షఫీ ఆజాద్, దేవకి రాజీవ్, బొట్టు శ్రీను పాల్గొన్నారు.


కనిగిరి: పార్టీ నాయకులతో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

చలో ఢిల్లీ జయప్రదం చేయాలి

పీసీపల్లి: ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బడుగు వెంకటేశ్వర్లు కోరారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించాలని, ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి రాబోయే పార్లమెంటు సమావేశాల్లో ప్రత్యేక బడ్జెట్టు కేటాయించాలని ఆయన కోరారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం, కుల వివక్ష వ్యతిరేఖ పోరాట సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి సంబంధించి పత్రికలు ఆవిష్కరించారు. పి. మహేష్, సీహెచ్ తిరుపాలు, చొప్పరపు బ్రహ్మయ్య, వై. విజయ్‌కుమార్, అడివయ్య, టి. రత్నం ఉన్నారు.


పత్రికలు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆడుదాం ఆంధ్రపై సమీక్ష

గుడ్లూరు: మండలంలోని చేవూరు సచివాలయంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై ఎంఈఓ శ్రీనివాసరావు సచివాలయం సిబ్బందితో గురువారం సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబరు 15 నుంచి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో 15 సంవత్సరాలు నిండిన ఉత్సాహవంతులు పాల్గొనేలా అవగాహన కల్పించాలన్నారు. ఎంఈఓ-2 గోవర్దన్, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉలవపాడు: పీడీలు ప్రతి సచివాలయానికి వెళ్లి నమోదయిన క్రీడాకారుల జాబితాను తెలుసుకోవాలని మండల విద్యాశాఖాధికారి ప్రసాదరావు అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వం ఉన్నతపాఠశాలలో కందుకూరు డివిజన్‌లోని ఐదు మండలలాల పీడీలు, పీఈటీల తో ఏర్పాటుచేసిన కాంప్లెక్స్ సమావేశంలో మాట్లాడారు. హెచ్‌ఎం శివనాగేశ్వరరావు, పీడీలు పాల్గొన్నారు.

రామాయపట్నంలో..

విద్యార్థుల వర్కు బుక్కులు, నోటు బుక్కులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఎంఈఓ2 రమణయ్య అన్నారు. రామాయపట్నం ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రైమరీ పాఠశాలల ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

అక్రమ మద్యం సీజ్

టంగుటూరు: మండలంలోని కొణిజేడు గ్రామంలో పీర్ల వెంకటేశ్వర్లు అనే వ్యక్తి నుంచి 10 మద్యం క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఖాదర్‌బాషా గురువారం తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేశామని, కోర్టులో హాజరుపరచునున్నట్లు ఎస్సై చెప్పారు. అక్రమంగా మద్యం విక్రయించడం నేరమని, అటువంటి వ్యక్తుల సమాచారం తెలియజేయాలని ప్రజలను కోరారు.

ఆరుగురు జూదరుల అరెస్ట్

పొన్నలూరు: పొన్నలూరు గ్రామ పొలాల్లో పేకాట ఆడుతున్న ఆరుగురు జూదరులను స్థానిక పోలీసులు గురువారం రాత్రి అరెస్ట్ చేశారు. సెల్‌ఫోన్ లైట్ వెలుతురులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో ఎస్సై వి.సాంబశివయ్య తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. పేకాట ఆడుతున్న జూదరులను అదుపులోకి తీసుకుని, వారి నుంచి రూ.13050 నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రకృతి వ్యవసాయం అభినందనీయం

ఒంగోలు సెంట్రల్: కుటుంబానికి అవసరమైన అన్ని కూరగాయలు, ఔషధ మొక్కలను ప్రకృతి వ్యవసాయంతో పండించటం అభినందనీయమని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సుభాషిణి అన్నారు. మండలంలోని సూరా రెడ్డి పల్లెలో పద్మావతి అనే రైతు ఒక ఎకరాలో మినుము, కంది, మిరప, వంగ, టమెటో, చిక్కు డు, బీర, సొర, చిక్కుడతో పాటు పలు కూరగాయలు, పెంచటం ఎంతో ఆసక్తి కరమన్నారు.

చిరస్మరణీయుడు పులి రమణారెడ్డి


రమణారెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్

కనిగిరి రూరల్: దివంగత పులి వెంకట రమణారెడ్డి చిరస్మరణీయుడని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. గురువారం స్థానిక పీవీఆర్ పార్కులో, కాస్మో పాలిటన్ క్లబ్ అవరణలో పులి రమణారెడ్డి 16 వర్ధంతి సందర్భంగా విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జెడ్పీటీసీగా, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడిగా, కాస్మోపాలిటన్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. కుటుంబ సభ్యులు పులి లక్ష్మి, వైస్ చైర్మన్ పులి శాంతి, సిరుప వెంకట గోవర్దన్‌రెడ్డి, దేవకి సుబ్రహ్మణ్యం, రాజీవ్, పులి నాగేంద్ర, టి. వెంకట రెడ్డి, జానీ, డాక్టర్ రసూల్, రుద్ర, గ్యాస్ సందాని, నాని, ముత్యాల శ్రీను, చెక్కా బాలకృష్ణా, అంబల సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

మార్కండేశ్వరస్వామికి అన్నాభిషేకం

మార్కాపురం టౌన్: కార్తీక మాసం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా మార్కాపురం పట్టణంలోని మార్కండేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం అన్నాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి పూజలు ప్రత్యేక చేశారు.

మాలధారులకు భిక్ష ఏర్పాటు

సీఎస్‌పురం (పామూరు): మండల కేంద్రమైన సీఎస్‌పురం కామాక్షీ సమేత చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో గురువారం సీఎస్‌పురానికి చెందిన రేనాటి వెంకటేశ్వర్లు దంపతులు సుమారు 250 మంది అయ్యప్ప, శివ, గోవింద మాలదారులకు భిక్ష కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆలయంలో దీక్షా పరులు ప్రత్యేక పూజలు, అభిషేకం, భజనలు చేశారు.

శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం

పీసీపల్లి: మండలంలో శాంతి భద్రతల పరిరక్షణే తన లక్ష్యమని నూతన ఎస్సై జి కోటయ్య తెలిపారు. గుడ్‌ఈవినింగ్ టు ఆల్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని పెదయిర్లపాడు, పెదవరిమడుగు గ్రామాల్లో ప్రజలతో సమావేశం నిర్వహించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పామూరు: మండలంలోని బొట్లగూడూరు విద్యుత్ సబ్‌స్టేషన్ మెయింటినెన్స్ దృష్ట్యా సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో నేడు శుక్రవారం ఉదయం 8.30 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ జిలానీ బాష తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

వ్యసనాలతో భవిష్యత్ నాశనం


మాట్లాడుతున్న డీఎస్పీ రత్నాకర రామరాజు

కనిగిరి రూరల్: యువత, విద్యార్థులు చెడు వ్యసానాలకు బానిసై మంచి భవిష్యత్తును, జీవితాన్ని నాశనం చేసుకోవద్దని కనిగిరి డీఎస్పీ రత్నాకర రామరాజు అన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కృష్ణ చైతన్య కళాశాలలో గురువారం అవగాహన కార్యక్రమం జరిగింది. సీఐ శివరామకృష్ణారెడ్డి, ఎస్సై కె. మాధవరావు, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు పాల్గొన్నారు.